# సుబ్బిగాడి కథ

◆ మొవ్వ బాబూరావు ◆

## ఆఫీసుకని బయల్దేరబోతున్నాను.

"ఒరేయి సాంబమూర్తి ఉన్నావా... బ్రతికించావు... ఇంకా ఆఫీసుకి వెళ్ళిపోయావేమో అనుకుంటూ గబగబా పరిగెత్తుకుంటూ వచ్చాను" ఆయాసంతో రొప్పుతూ అన్నాడు సుబ్బారావు.

"ఏమిట్రా? ఏమిటంత అర్జంట్ పని" రిస్ట్ వాచీ వంక చూస్తూ కంగారుగా అడిగాను.

"ఒరేయి సాంబం! 'తెలుగు గడ్డ' వారపత్రిక వాళ్ళు కథలపోటీ పెట్టార్రా! ఆ పోటీ ప్రకటనని నేను ఇవ్వాళే చూసాను. ఇంకా పట్టుమని వారం రోజులు కూడా లేదురా గడువుతేది. ఈసారి ఎలాగైనా ఒక మంచి కథ రాసేయాలి. అందుకనేరా నీ దగ్గరకి వచ్చింది. చక్కని ప్లాట్ ఏదైనా ఇస్తావేమో" వాడి మాటలు బ్రతిమాలాడే పద్ధతిలో ఉన్నాయి.

"ఉన్నపళంగా విలదీసి అడిగితే నేను మాత్రం ఏ అయిడియా ఇవ్వగల్రా? నాకూ కాస్త టైం ఇవ్వాలి. ఇప్పుడు ప్రస్తుతం అదిలేదు. రేపుకలు! చూద్దాం" కాలర్ సవరించుకుంటూ అన్నాను.

"బాబ్బాబు! చెప్పాలంటే నీతోమాట్లాడటానికి కూడా టైం లేదు. కథ రాయాలంటే ఓ యజ్ఞమని నీకు తెలియంది కాదు. ముందు చిత్తు ఆ తరువాత రఫ్ చిత్తు... తరువాత మినీ ఫేర్... చివరగా ఫేర్... ఇలా ఒకదాని వెంట ఒకటి రాసుకుంటూ పోతే గడువు తేదీ చేరిపోతాం. ఇదే ప్రకటనని ముందే చూసి ఉంటే నిన్ను ఇంత ఇబ్బంది పెట్టేవాణ్నే కాదు. నా బంగారు కొండవి కదూ... ఐడియా... ఐడియా" అంటూ గడ్డం పుచ్చుకున్నాడు.

పాపం సుబ్బారావు.

నిజం చెప్పాలంటే సుబ్బారావు మంచి రచయిత. వాడు పొందిన భావోద్రేకం ఎటువంటి సంఘటనకైనా అక్షర రూపంలో ప్రాణం పోయించగలదు.

ఎన్ని మంచి రచనలు చేసినా ఏం లాభం? శంఖంలో పోస్తే కాని తీర్థం కానట్లు పత్రికలో అచ్చయితేనే కదా రచయిత అని నిరూపించుకోటానికి... ఉత్తమరచనకి ఏది కొలబద్దో, నిర్వచనం ఏమిటో నాకు తెలీదు కాని కథలంటే సుబ్బారావు రాసినట్లు ఉండాలని నేను మా ఆవిడతో ఎన్నోసార్లు అన్నాను. నా భార్యామణి కూడా వాడి కథలు చదివి "మార్వెలెస్" అని ప్రశంసించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కాని ఏం లాభం? మా భార్యాభర్తలిద్దరికీ నచ్చితే సరిపోదు కదా? దిగ్రేట్ పత్రికల వాళ్ళకి నచ్చాలి.

విపరీతంగా కథలు చదివి పారేసే అలవాటున్న నాకు ఎప్పుడైనా ఏదైనా అయిడియా వస్తే సుబ్బారావుకి చెప్పటం అది వాడు తినే సహజమైన భాషా చాతుర్యంతో కాయితం మీదపెట్టి నేను చెప్పిన ఐడియాకు మెరుగులుదిద్ది కథగా రాయటం ఈ మధ్య నుంచే ప్రారంభమయింది. మరి అది ఎవరి అదృష్టమో తెలీదు కాని అలా నేను చెప్పిన ఐడియా ద్వారా వాడు సృష్టించిన కథలు ఈ మధ్యన పత్రికలలో చోటు చేసుకుంటున్నాయి. అప్పట్నించి వాడికి ఓ గట్టి దృఢమైన నమ్మకం ఏర్పడిపోయింది. నేను ఐడియా ఇచ్చిన కథ తప్పకుండా అచ్చుకునోచుకుంటుందని.

సుబ్బారావు వేయి కుదుపుతో ఉలిక్కిపడ్డాను. వాడు ఏకధాటిగా బ్రతిమాలుకుంటున్నాడు. వాడి వాలకం చూస్తుంటే వాడి తల మీద బలవంతంగా నా కాలు పెట్టుకునేటట్లున్నాడు.

"సరేరా నువ్వోపని చేయి. నాతోపాటే మా ఆఫీసుకి రా! కలిసి కాస్సేపు అక్కడే ఆలోచిద్దాం. సరేనా" అన్నాను కాస్త విసుగ్గానే.

నా మాటలకి వాడి మొహం రోల్డ్‌గోల్డ్‌లా మెరిసిపోయింది.

"సరే... సరే... నీతోపాటే నువ్వు చెప్పినట్లు ఆఫీసుకి వస్తాను. ఏదో కాస్త తీరిక చూసుకుని అక్కడే ఆలోచించి నన్ను కృతార్థుడ్ని చెయ్యి బాబూ" అంటూ నాతోపాటు మా ఆఫీసుకి బయల్దేరాడు నా ప్రాణస్నేహితుడు నిరుద్యోగి రచయిత.

★★★★

ఆఫీసు చేరుకునే సరికి పదకొండు దాటింది.

సెక్షనంతా చంటిపిల్లాడి బోసి నోటిలా ఉంది. కుర్చీలన్నీ ఖాళీగా ఉండటం చూసి ఎడం కాలు ముందుపెట్టి లోపలికి అడుగు వేసిన సుబ్బిగాడు

●●●

సెక్షనంతా చంటి పిల్లాడి బోసినోరులా వుంది. కుర్చీలన్నీ ఖాళీగా వున్నాయి.

●●●

కించిత్ ఆశ్చర్యపోయాడు. ''సాంబీ కొంపదీసి మనం సెలవు రోజులో ఆఫీసుకి రాలేదు కదా'' అనుమానంగా అడిగాడు.

ఈలోపల నేను అటెండెన్స్ రిజిష్టర్లో సంతకం పెట్టి నా సీటు వైపు దారితీసాను. సుబ్బారావు నన్ను అనుసరించాడు.

''సాంబం! మీ టైపిస్ట్ వచ్చి చాలా సేపయినట్లుంది. ఎలా బాదేస్తున్నాడో మిషన్ని వాప్రక్కనే

**అడుక్కునే వాళ్ళంతా బిచ్చగాళ్ళనీ, టైపు కొట్టే వాళ్ళంతా టైపిస్ట్‌లని అనుకుంటే పొరపాటు!**



లేస్తావ్! పిచ్చిగాని ఎక్కలేదుకదా... ఏం అనుకోదులే'' నుంచోబోతున్న సుబ్బారావుని కూర్చో పెట్టాను.

ఆఫీసర్ అంటున్నావ్! అలా టైపింగ్ చేసే ఖర్మేం పట్టిందిరా? పర్సనల్ లెటర్స్ ఏవైనా చేస్తున్నాడేమో? అనుమానం వ్యక్తపరిచాడు.

పదకొండున్నర కావొస్తోంది. భాగ్యనగరపు పంపులోని నీటి బొట్టుల్లా నెమ్మది నెమ్మదిగా ఒక్కొక్కళ్ళు రావటం మొదలెట్టారు.

''సుబ్బీ! లే! అలా కాంటిన్ వైపుకి వెళ్ళొద్దాం పదా'' అంటూ లేచాను.

ఇప్పుడే కదురా ఇంటి నుంచి వచ్చింది! అప్పుడే టీ ఏమిటి?

వాడి ఆశ్చర్యార్థక మొహం చూడలేకుండా

కూర్చుంటూ అన్నాడు.

''నువ్వు నోర్మూసుకుని కూర్చో! గట్టిగా మాట్లాడకు. అతను టైపిస్ట్‌కాదు'' నెమ్మదిగా అన్నాను.

''మరి... మరెవర్రా? హయ్యర్ క్యాండిడేట్‌లా మిషన్ని అలా దంచేస్తున్నాడు'' అనునయంగా ప్రశ్నించాడు.

చాలు... ఇంక మాట్లాడొద్దు. ఆయన వింటే బాధపడిపోతాడు. అడుక్కునే వాళ్ళంతా బిచ్చగాళ్ళని టైప్ కొట్టేవాళ్ళందరూ టైపిస్ట్‌లని అనుకుంటే పొరబాటు. ఆయన ఎవరనుకున్నావు? మా ఆఫీసర్ గారు...

ఏ... ఏమిటి మీ ఆఫీసర్ గారా?? ఒక్కసారి కుర్చీలోనుంచి లేచి నిలబడిపోయాడు. ఆయన మా వంక కళ్ళద్దాలు క్రిందనుంచి చూడటం గమనించి ''కూర్చో...కూర్చో... నువ్వెందుకు

పర్సనలా? నువ్వా! అంతా అఫీషియలే! ఏం చేస్తాం. ఒకొక్కళ్ళ ఖర్మ ఒకొక్కళ్ళది. మా టైపిస్ట్ ఓ టైంకని ఎప్పుడూ రాడు. వాడ్ని ఈయనగారు ఏమీ అనలేరు. కారణాలు అడక్కు. ఇప్పుడు టైప్ చేస్తున్నారే మా ఆఫీసుగారు ఆయనకి గతంలో టైపిస్ట్‌గా పదేళ్ళ అనుభవం ఉంది. ఆ అనుభవాన్ని, అనుభూతుల్ని మళ్ళీ ఇదిగో ఈ విధంగా గుర్తుచేసుకుంటున్నాడు. పాపం ఆయనకి అదో సంతృప్తి.

ధస్తున్నాను.

ఆఫీసుకి రాంగానే అటెండెన్స్ రిజిష్టర్‌లో సంతకం పెట్టి అలా క్యాంటిన్‌వైపు వెళ్ళటం మాకు ఒక ఆనవాయితీలే! పదు అంటూ సుబ్బారావు భుజం మీద చెయ్యి వేసాను. మౌనంగా నన్ను అనుసరించాడు సుబ్బారావు.

'సాంబం! ఏమిటిది ఇంత మంది ఉన్నారిక్కడ. ఇదంతా మీ స్టాఫే?

'ఇవ్వాళ కాస్త తక్కువగా ఉన్నారనిపిస్తోంది' నవ్వుతూ జవాబిచ్చాను. పిచ్చిగా నా వైపు చూసాడు.

## కథ

### విడాకుల ప్రయత్నం



'సంజయ్ దత్' తన భార్య 'రిచా' నుంచి విడాకుల కోసం కాగితాలు పంపాడట. అందులో తన కూతురు పోషణార్థం నెలకు 750 డాలర్లు ఇచ్చేందుకు, సంవత్సరానికొకసారి కూతురు 'త్రిశాల'ను చూసేందుకు ఒప్పుకుంటున్నట్లుగా రాశాడట. ఇటువంటి విషయాలన్నీ రిచా చెల్లెలు 'ఇన్నా' పత్రికల వారికి తెలుపుతూ, సంజయ్ దుర్మార్గుడని వాదిస్తోందట!

---

మళ్ళీ మేం సెక్షన్‌కి వచ్చేసరికి దాదాపు మాస్టాఫంతా వచ్చేసారు.

నీలకంఠం బెనారస్ వారి సమయం అన్నట్లు ఉన్నట్లుండి మా సెక్షన్ ఆఫీసర్ ఒకాయన అప్పటి నుంచి టేబుల్ క్రిందే పెట్టి ఉన్న చిన్న సైజ్ సూట్‌కేసుని టేబుల్ మీదుంచాడు. సూటుకేసులోని వివిధ రంగుల చీరెల్ని నెమ్మది నెమ్మదిగా టేబుల్ మీద పరిచాడు.

పక్క సెక్షన్నుంచి ఇద్దరు ముగ్గురు కొలీగ్స్ వచ్చి తెచ్చారా ఏంటి? అంటూ బల్లమీదే పరుచున్న చీర మడతలు విప్పి చూడటం మొదలెట్టారు.

మా సెక్షన్‌లో వాళ్ళంతా నెమ్మదిగా చేరారు బల్లమట్టూ పబ్లిక్ గార్డెన్లో ముంతమసాలా వాడిచుట్టూ చేరినట్లు.

ధరల ప్రవాహ పట్టికను వివిధ భారతి ఎనౌన్సర్‌లా చదివేస్తున్నాడు సెక్షన్ ఆఫీసర్.

ఒకసారి సుబ్బారావు నా వైపు తిరిగి "ఏమిట్రా ఇదంతా? తెలుగు దేశవస్త్ర పంపిణీ వ్యవస్థలో ఇది కూడా ఒక భాగమా ఏం ఖర్మ" చీరెల్ని వాటిపై ఎగబాకుతున్న జనాల్ని విస్తుపోతూ చూస్తూ ప్రశ్నించాడు.

"పిచ్చి మొహమా! బ్రాంచీకాదు ఏమీ కాదు. సైడ్ బిజినెస్. అతను క్యాంపులంటూ దేశమంతా తిరుగుతూ, ఎక్కడెక్కడ కాస్త వెరైటీ చీరెలు, వస్తువులూ దొరుకుతాయో అక్కడి నుంచి అవి పట్టుకొచ్చి ఇదిగో ఇలా బిజినెస్ చేస్తాడు"

"అది సరేలేరా! ఇలా ఆఫీసులో అమ్ముతూ ఉంటే పై ఆఫీసర్లు ఏమీ పట్టించుకోరా? అయినా ఆఫీసులో బిజినెస్ ఏమిట్రా?" ముక్కున వేలేసుకున్నాడు.

ఒరేయ్ సుబ్బీ ఇలా ఒక్కొక్క టైంలో నువ్వు నీ వేలుని ఒక్కొచోట వేసుకుని కూర్చుంటే ఏదైనా జబ్బు అనుకుంటారు. నువ్వు దీంట్లో అంతగా ఆశ్చర్యపడి పోవాల్సిందేమీ లేదు. ఆఫీసులంటే ఇలానే ఉంటాయి. ఇలాంటి వ్యాపారాలకి ఆఫీసులే కేంద్ర స్థానాలు. అందరూ ఒక్కచోట కలుస్తారు. ఈ టైంలోననే బిజినెస్ బాగా సాగుతుంది.

మరి ఇక్కడ అంత హడావుడిగా ఉన్న ఆ గాడ్రేజీ బీరువాకి ఆనుకుని నిద్రపోతున్నాడే అతనెవ్రా? జాగరణ చేసాడా ఏం..నిన్న శివరాత్రి కూడా కాదే.

ఆయనగారు ఇక్కడ ఉన్న వాళ్ళందరిలో సీనియర్. పాతికేళ్ళనుంచి ఇదే సెక్షన్లో గోడకు కొట్టిన మేకులా బిగుసుకుపోయాడు. ఆయనగారే శ్రీ శ్రీ శ్రీ అటెండర్‌గారు! తెలిసిందా?"

ఇందాకట్నించి చూడనే లేదు. పాపం ఆయనెవ్రా? అలా ఆత్రుతగా ఫైళ్ళని వెతుకుతున్నాడు. సానుభూతిగా అన్నాడు మా కొలీగ్ కనకారావుని చూపిస్తూ.

ఒరేయి సుబ్బీ! ఆత్రం చూపించే వాళ్ళంతా ఈ ఆఫీసుల్లో లేరా! ఈయనగార్ని నువ్వింత వరకూ వచ్చినప్పటినుంచి చూడలేదు కదూ!

'లేదురా!. గుర్తురావటం లేదు చూసినట్లు అయోమయంగా అన్నాడు.

అంతగా గుర్తు తెచ్చుకోవలసిన అవసరం లేదు ఆయనగారు ఇప్పుడే వస్తున్నాడు ఆఫీసుకి.

"ఒక్కసారి వాచీ చూసుకున్నాడు సుబ్బారావు. అదేమిట్రా 12.30 కావొస్తోంది. ఇప్పుడు రావటం ఏమిటి? బహుశా హాఫ్‌డే లీవ్ పెట్టి ఉంటాడు" అనుమానంగా అన్నాడు.

"హాఫ్‌డే పెడితే ఇప్పుడే వచ్చేవాడు కాదు. ఒంటి గంటకి ముందు వచ్చాడు కాబట్టి వాడు పదిన్నరకి వచ్చేసినట్లే తెలిసిందా! చూడు అలా ఫైళ్ళని వెతికినట్టు వెతికి ఏం చేస్తున్నాడో?"

శారీ ఎక్సిబిషనల్లో కలిసిపోయాడు అప్పుడే ఆఫీసుకి వచ్చిన కనకారావు.

"అదిగో. మా సుప్రభాతమ్మగారు కూడా వచ్చేసింది" చేతితో పొట్లం పట్టుకుని సెక్షన్లోకి వచ్చిన మా లేడీ క్లర్కుని చూపిస్తూ అన్నాను.

వాడి కళ్ళు ఆవిడవైపు తిరిగాయి విచిత్రంగా. ఈవిడ కూడా మీ సెక్షనేనా అన్నట్లు.

ఆవిడ పేరు ప్రభావతమ్మ. మేం సుప్రభాతమ్మ అంటూ పిలుస్తాం. ఆవిడగారు వస్తేగాని మా సెక్షన్లో పని మొదలవదు. అదో సెంటిమెంట్! ఆవిడ గారికి దైవభక్తి మెండు. రోజూ ఏదో ఒక పూజ చేస్తుంది. ఆ పూజా ప్రసాదాన్ని ఇదిగో ఇలా అందరికీ పంచి పెడుతుంది" మా అందరికీ ప్రసాదం పంచిపెట్టి ఆఫీసర్ గారి రూంలోకి వెళ్ళింది ప్రభావతమ్మ.

"అయితే ఈవిడకి ఈ ఉద్యోగం ఎందుకురా? పూజలు చేసుకుంటూ హాయిగా ఇంట్లోనే కూర్చోవచ్చుగా" అదో విధంగా మొహం తిప్పుతూ అన్నాడు.

బావుంది నీ వరస. పూజలు చేసుకుని ఇంట్లో

●●●

**ప్రభుత్వ కార్యాలయాల్లో ఆఫీసర్లు అటెండర్ల పనులు, అటెండర్లు ఆఫీసర్ల కన్నా పెద్ద పనులు చేస్తుంటారు.**

●●●

కూర్చుంటే జీతం ఎవరిస్తారు. దేనికదే! మనం ఎలాగో కొంపల్లో ఏ పూజలూ చేసి ప్రసాదాలు అందిస్తోందంటే సంతోషించవలసిన విషయమేగా అన్నాను ఆవిడ్ని సమర్థిస్తూ.

టిఫిన్, కాఫీలు ముగించుకుని సెక్షన్లో పడ్డాం.

సెక్షన్లో స్టాఫంతా ఒకే చోట గుమిగూడి ఉన్నారు. సుబ్బారావు నా వంకా, గుమిగూడిన జనం వంకా నిస్తుపోతూ చూస్తు నుంచున్నాడు.

"జి.ఓ వచ్చేసింది గురూ! మన స్కేల్స్ రివైజ్ చేసారు. సంతోషంగా చెప్పాడు మా కొలీగ్ లో ఒకతను.

ఒక్కో క్యాటగిరీకి ఎంతెంత బెనిఫిట్ వస్తుందో లెక్క వేస్తూ జోస్యం చెబుతున్నట్లు చెబుతున్నాడు మా పక్క సెక్షన్లో సీనియర్ అసిస్టెంట్.

"నాకెంత వస్తుంది సార్" బ్రతిమాలుకుంటున్నట్లు అడుగుతున్నాడు అటెండర్ కిష్టయ్య.

ఆ ఆశ్చర్యానికి, ఆనందానికి అంతే లేకపోయింది. రివైజ్డ్ స్కేల్స్ ప్రకారం నాకు దాదాపు నాలుగు వందల దాకా జీతం పెరిగేటట్లుంది.

ఆఫీసు అంతా హడావుడిగా ఉంది. ఒకొక్కళ్ళు కాగితాల మీద వేసిన అంకెలు వేయకుండా వేస్తున్నారు. కొట్టేస్తున్నారు. తెల్ల పేపర్లన్నీ రఫ్ పేపర్లు అయిపోతున్నాయి. దృశ్యం చూస్తుంటే ఆర్.టి.సి క్రాస్ రోడ్డు దగ్గిర డబ్బులు పంచి పెడుతున్నట్లుంది... అంతా కోలాహలం ఎక్కడ చూసినా...

"సారీరా సుబ్బూ! నేను ఇవ్వాళ ఇంటికి వచ్చే సరికి లేటవచ్చు. రేపు మా ఇంటికి రా. ఇద్దరం కూర్చుని మంచి ప్లాట్ ఆలోచిద్దాం" నొచ్చుకుంటున్నట్లు అన్నాను.

"ఫరవాలేదురా. నువ్వెంత బిజీగా ఉన్నావో చూస్తూనే ఉన్నాగా, వెళ్ళటానికి పర్మిషన్ ఇచ్చావు అదే పదివేలు" నవ్వుతూ సెలవు పుచ్చుకున్నాడు.

ఓ తెల్ల కాయితాన్ని పుచ్చుకుని నేను గుంపులో చేరాను.

★★★★

ఆరోజు మా ఆఫీసుకు వచ్చిన సుబ్బారావు మళ్ళీ కలవనే లేదు. నాకు వాడు కలవకపోవటం చాలా ఆశ్చర్యం వేసింది. ఒక్కసారి నేనే వాడ్ని కలిస్తే పోలే అనుకుంటూ వాడింటివైపు దారి తీసాను.

## ●●● ఆవిడగారు వస్తే కానీ మా సెక్షన్లో పని మొదలవదు ●●●

నన్ను చూడంగానే వాడి మొహం నాటంత అయింది.

"ఏరా! ఏమిటి? పత్తాలేవు" నవ్వుతూ ప్రశ్నించాను.

ఒరేయి సాంబం కథ రాసేసానురా అన్నాడు ఉత్సాహంగా.

ఎప్పుడ్రోయి! ప్లాట్ నువ్వే ఆలోచించావేమిటి? ఇంతకీ కథా వస్తువు ఏమిట్రా? కుతూహలంగా అడిగాను.

నీకు తెలిసిందే. ఉండు అంటూ లోపలికి వెళ్ళి వాడు ఫేర్ చేసిన కథను నా చేతికిచ్చాడు చదవమని.

మొత్తానికి చాలా పేపర్లే రాసావు. కుర్చీలో కూర్చుని పేపర్లు తిరగేస్తూ అన్నాను.

తెల్లటి పేపర్ల మీద ముత్యాల్లా పొందుపరచిన అక్షరాలని చదివేస్తున్నాయి నా కళ్ళు.

కథ మొత్తం చదివేసాను. ఆశ్చర్యం.... నాలుగురోజుల క్రితం మా ఆఫీసుకి వచ్చి వాడు చూసిన నిజాల్ని పొందిన అనుభవాన్ని ఉన్నది ఉన్నట్లుగా పేపర్ మీద పెట్టాడు. ఒక కథగా రూపుదిద్దాడు ఇది కథా? నిజమా? నేనే నిర్ణయించకలేపోతున్నాను.

చివరి పేజీ చదివిందే మళ్ళీ మళ్ళీ చదవక ఉండలేకపోయాను.

ఈనాడు ప్రభుత్వ సంస్థలు ఎంతో దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నాయి. ప్రజా సమస్యలను తీర్చవలసిన ఈ ప్రభుత్వరంగ ఉద్యోగస్తులు ఆఫీసుల్లో చేసేది... చేస్తున్నదేమిటి? తమ తమ నైతిక బాధ్యతలను విస్మరించి ఊరికినే డబ్బు గడించాలనే ఆశ తప్పిస్తే అమమాయక ప్రజలకు ఎంత వరకు న్యాయం చేస్తున్నారో వాళ్ళకే తెలియాలి. రాత్రేకాదు, పగలు గురక పెట్టి నిద్రాదేవి ఒడిలో హాయిగా నాలిపోయే వాళ్ళు ఎంతమందున్నారో ఒక్కసారి ప్రభుత్వ కార్యాలయాలకి వెళ్ళి చూస్తే తేటతెల్లమవుతుంది. ఒక్క కాయితం కదలాలంటే ఎన్నాళ్ళు పడుతుందో ఆ భగవంతుడికే తెలియాలి. వీళ్ళు ప్రజలలో ఒక భాగం కారా? ప్రతి విషయానికి ప్రభుత్వాన్ని దుయ్యబట్టే ముందు తాము ఎంత వరకు ప్రభుత్వానికి తోడ్పడుతున్నారో అని ఒక్కసారైనా ఆలోచిస్తే ఎంత బాగుణ్ను.

జీతాలు సక్రమంగా అందాలి, డి.ఎ.లు కావాలి — బోనస్‌లు కావాలి. పే రివిషన్లు కావాలి! అన్నీ కావాలి... కాని ప్రజలకి కావాల్సింది వీళ్ళకి అక్కర్లేదా? పని లేకుండా, ఉన్నా చేయకుండా, చేస్తున్న వాడిని హేళన చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్న అత్యధిక ఉద్యోగులకు సరియైన గుణపాఠం ఎవరు చెప్తారు. ఆఫీసులంటే బట్టల దుకాణాలని, కాఫీ హోటళ్ళని, రీడింగ్ రూంలని, శయనా మందిరాలని భావిస్తే ఇక చేసేదేమిటి?......

ఇక నేను చదవలేకపోతున్నాను. నా గుండెను ఎవరో పిండుతున్నట్లు అనిపిస్తోంది.

"ఏరా సాంబం ఎలా ఉంది కథ! అది ప్లాట్ తీసుకోవటం బావుందా? నాకెందుకోరా ఇలానే రాయాలనిపించింది. నేనేదైనా అసహజంగా రాసానా? నీ అభిప్రాయం ఏమిటో చెప్పరా" ఆసక్తితో అడుగుతున్నాడు సుబ్బారావు.

నిజమే! నా అభిప్రాయం వాడికి ఉన్నది ఉన్నట్లు చెప్పాలి. చెప్తాను.

"ఒరేయి సుబ్బారావు. రియల్లీ ఐ ఎప్రిషియేట్ యు. చాలా బాగా రాసావు. కథలు పాఠకుల్ని మార్చగలవా లేవా అన్నది వివాదాస్పదం. కాని కొన్ని కథలు, కథలు కావు. అవి నిజాలు. ఆ నిజాలే పాఠకుల్ని స్పందింపచేస్తాయి. ఆ స్పందన ఒక ఉద్రేకాన్ని కలగచేస్తుంది. అదీ క్షణికమైనా కావచ్చు శాశ్వతమైనా కావచ్చు. అటువంటి ఉద్వేగంలో ఒక అభిప్రాయానికి వస్తాడు. అది అమలుపరచాలని కాంక్షిస్తాడు. ఉద్యోగస్తులందరూ నువ్వు రాసినట్లు ఉండరు. కాని తొంభై శాతం ఉద్యోగులకు ప్రతిబింబం మా సెక్షన్. ఒకరోజు నువ్వు అనుభవించిన మానసికావేదనని చాలా బాగా వ్యక్తపరిచావు. ఎటు చూసినా ఇది ఒక సందేశాత్మకమైన రచనే అని నాకనిపిస్తోంది. ప్రొసీడ్..." ఎందుకో ఆ క్షణంలో వాడితో ఎక్కువగా మాట్లాడబుద్ధికాలేదు. కారణం వాడి కథలో నాదీ ఒక పాత్రే కాబట్టి. ●